www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00
Published from: Karimnagar, Circulated to : **Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar**
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 213 | మంగళవారం | 14 జనవరి, 2025

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
✆ : 99484 33277 / 7288825681



## ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై మూడు కేసులు

హైదరాబాద్‌లో అరెస్ట్ చేసిన కరీంనగర్ పోలీసులు

02

## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, చంద్రబాబునాయుడు

02





## పరిశ్రమల శాఖపై సీఎం రివ్యూ

హైదరాబాద్, జనవరి 13 : జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆదివారం పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ నెల 21 నుంచి 23 వరకు ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్‌లో సీఎం బృందం పర్యటించనున్న నేపథ్యంలో సంబంధిత శాఖ అధికారులతో సీఎం చర్చించారు. తొలి ఏడాదిలో వచ్చిన పెట్టుబడులు, పురోగతి ఇతర అంశాలపై డిస్కస్ చేశారు. సమీక్షలో మంత్రి శ్రీధర్ బాబు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించాలి

- ప్రభుత్వానికి కేసీఆర్ సూచనలు
- ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



03



# నాలుగు పథకాలకు 45 కోట్లు

మరెక్కడా లేని విధంగా తెలంగాణ పథకాలు

- రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకం
- ప్రతీ స్కీమ్‌లో కన్ఫ్యూజ్ ఏమి లేదు
- సెంట్ భూమి లేనికి వారికి వర్తిస్తుంది
- ఇందిరమ్మ ఇండ్లపై స్పష్టత ఉంది
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, జనవరి 13: ప్రజా సంక్షేమం కోసం దేశంలో ఎక్కడ కూడా తెలంగాణలో ఉన్నటువంటి వంటి పథకాలు లేవని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. రైతు రుణం, ధాన్యం బోనస్ చారిత్రాత్మకమైన పథకాలు తెలంగాణ సర్కార్ ఇస్తుందన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలకు 45 వేల కోట్ల రూపాయాలు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఖమ్మం జిల్లాలో మల్లు భట్టి విక్రమార్క పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు భరోసాకు 19 వేల కోట్ల రూపాయలు.. ఆత్మీయ మిగతా 2 లో

## అనర్హులకు ఇళ్లు వస్తే కలెక్టర్లదే బాధ్యత

మంత్రి కోమటిరెడ్డి సున్నితంగా హెచ్చరిక

02



02

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్లు
- టన్నెల్ నిర్మాణం కోసం రూ.2,500 కోట్లు ఖర్చు

## అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు



02

## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది





03

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి



02

## భారత్‌లో పెరుగుతున్న హెచ్ఎంపీవీ వైరస్ కేసులు



హైదరాబాద్‌లో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ సందడి మొదలైంది. సోమవారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో మంత్రులు పొన్నం, జూపల్లి ఈ ఉత్సవాలను ప్రారంభించారు. కైట్ ఫెస్టివల్ జనవరి 15 వరకు మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు.

## సందడిగా కైట్ ఫెస్టివల్

చిన్న పెద్ద తేడా లేకుండా వేడుకల్లో పాల్గొన్న ప్రజలు



## సంక్రాంతి శుభాకాంక్షలు

పాఠకులు, శ్రేయోభిలాషులు, ప్రకటన కర్తలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు. పండగ సందర్భంగా మంగళవారం మా కార్యాలయానికి సెలవు. బుధవారం సంచిక వెలువడదు. పునఃదర్శనం గురువారం.

- ఎడిటర్

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

2 | మంగళవారం | 14 జనవరి 2025






## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్

**హైదరాబాద్, జనవరి 13 :** హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు. కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వు కూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది. ఒక దశలో సంజయ్ చేతిని కౌశిక్‌రెడ్డి తోసేశారు. అనంతరం కౌశిక్‌రెడ్డి పరుష పదజాలం వాడటంతో గొడవ పెద్దదై పరస్పరం తోసుకునే స్థాయికి చేరింది. అనూహ్య పరిణామానికి వేదికపై ఉన్న మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు నిర్ఘాంతపోయారు. పక్కనే ఉన్న రామగుండం, పెద్దపల్లి ఎమ్మెల్యేలు మక్కాన్‌సింగ్, విజయరమణారావులు వారించే యత్నం చేసినా కౌశిక్‌రెడ్డి వినలేదు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ఆయనను బలవంతంగా సమావేశం నుంచి బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై కరీంనగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ ఎమ్మెల్యే సంజయ్ ఫిర్యాదు మేరకు కౌశిక్‌రెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. సమావేశంలో గందరగోళం, పక్కదారి పట్టించారని ఆర్డీవో మహేశ్వర్ ఫిర్యాదు మేరకు మరో కేసు నమోదైంది. తన పట్ల దురుసుగా ప్రవర్తించారని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మల్లేశం ఇచ్చిన ఫిర్యాదుపై కౌశిక్‌రెడ్డిపై ఇంకో కేసును ÷ల్ చేశారు. ఈమేరకు వేర్వేరుగా మూడు కేసులను పోలీసులు నమోదు చేశారు.

## జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించిన మోదీ

- పటిష్ట భద్రతను ఏర్పాటు చేసిన అధికారులు
- జడ్ మోడ్ సొరంగం పొడవు 6.5 కిలోమీటర్ల
- టన్నెల్ నిర్మాణం కోసం రూ.2,500 కోట్లు ఖర్చు

**న్యూఢిల్లీ, జనవరి 13 :** ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం జమ్ముకశ్మీర్‌లోని సోన్‌మార్గ్ ప్రాంతంలో జడ్ మోడ్ సొరంగాన్ని ప్రారంభించారు. ప్రధాని రాక నేపథ్యంలో జమ్ముకశ్మీర్‌లో అధికారులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. టన్నెల్ ప్రారంభోత్సవంలో జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ నుంచి కార్గిల్ వెళ్లే దారిలో శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై ఈ టన్నెల్‌ను నిర్మించారు. ఈ టన్నెల్ నిర్మాణం కోసం ఏకంగా రూ.2,500 కోట్లు ఖర్చు చేశారు. భారత రక్షణ రంగానికి వ్యూహాత్మకంగా ఈ టన్నెల్ చాలా కీలకం కానుంది. ఈ జడ్ మోడ్ సొరంగం 6.5 కిలోమీటర్ల పొడవు ఉంది. ఈ టన్నెల్ ద్వారా ఏ సీజన్‌లోనైనా లడఖ్‌కు చేరుకోవడానికి వీలవుతుంది. టన్నెల్‌కు సంబంధించి 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గత ఏడాది పూర్తయ్యాయి. ఈ జెడ్ మోడ్ టన్నెల్ భారత్‌కు వ్యూహాత్మకంగా చాలా కీలకమైనది. దాదాపు సముద్రమట్టానికి 8,500 అడుగుల ఎత్తులో దీన్ని నిర్మించారు. అత్యంత శీతలమైన లడఖ్‌ను ఏ సీజన్‌లో అయినా సందర్శించేందుకు ఈ టన్నెల్ ఉపయోగపడనుంది. ఈ సొరంగం రవాణా వ్యవస్థతోపాటు రక్షణ వ్యవస్థకు కూడా కీలకం కానుంది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ సోనామార్గ్ పట్టణానికి టన్నెల్ ద్వారా వెళ్లొచ్చు. జమ్ముకశ్మీర్‌లో 'జడ్ మోడ్' టన్నెల్ ఏర్పాటుతో కార్గిల్ మరింత సురక్షితంగా మారింది. గతంలో కార్గిల్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడగా భారత్ ఏకంగా యుద్ధమే చేయాల్సి వచ్చింది. శీతాకాలంలో తీవ్రంగా మంచు కురిసే సమయాన్ని ఆసరా చేసుకుని ఉగ్రవాదులు భద్రతాబలగాలపై దాడులకు తెగబడ్డారు. అప్పట్లో కార్గిల్ ప్రాంతం పాకిస్థాన్ ఉగ్రవాదుల హస్తగతమైతే శ్రీనగర్ లేహ్ మధ్య రాకపోకలు నిలిచిపోయేవి. ఇప్పుడు సొరంగం ద్వారా సైన్యం కార్గిల్‌కు వేగంగా చేరుకునే అవకాశం ఉంది.

## తెలుగు ప్రజలకు సీఎంల శుభాకాంక్షలు

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన రేవంత్ రెడ్డి, బాబు

హైదరాబాద్, జనవరి 13 : కొత్త ఏడాదిలో వచ్చే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. మూడు రోజుల పాటు జరిగే ఈ పండుగ తొలిరోజు భోగి. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు తెలుగు ప్రజలకు భోగి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. భోగిమంటలతో సమస్యలు తీరిపోయి ప్రతి ఇంటా భోగ భాగ్యాలు కలగాలని ఇద్దరు సీఎంలు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి సీఎం చంద్రబాబు భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. 'పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నాను. మీ ఆశలు, ఆశయాలూ తీర్చడానికి ప్రజాప్రతినిధులుగా మేం అన్ని వేళలా మీతోనే ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇస్తున్నాను. మీ అందరికి మరొక్క మారు భోగి పండుగ శుభాకాంక్షలు.' అని ట్వీట్ చేశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలుగు ప్రజలకు భోగి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్తూ ఇలా ట్వీట్ చేశారు. 'పాత నిర్బంధపు చీకట్లను రూపుమాపుతూ, కొత్త కాంతులు పంచే భోగి మంటలు... ప్రజా పాలన తెచ్చిన మంచి మార్పులతో ప్రతి ఇంటా భోగభాగ్యాలు వెల్లివిరియాలని' ముఖ్యమంత్రి ఆకాంక్షిస్తూ అధికారిక ఖాతాలో ట్వీట్ చేశారు.

## ట్రావెల్స్‌పై 300 కేసులు

**హైదరాబాద్, జనవరి 13 :** సంక్రాంతి నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై రవాణాశాఖ కొరడా ఝుళిపించింది. గత నాలుగు రోజులుగా రవాణాశాఖ తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలోని ఎల్బీ నగర్, ఆరాంఘర్ వద్ద తనిఖీల సందర్భంగా నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతోన్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300లకు పైగా కేసులు నమోదు చేసినట్లు రవాణాశాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఇష్టారాజ్యంగా ప్రయాణికుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని..ఆ నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టామన్నారు. వీటితో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

## పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోంది

- పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోంది
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన పొంగులేటి



**ఖమ్మం,జనవరి13 :** తెలంగాణ రాష్ట్రంలో పేదల సొంత ఇంటి కల నెరవేరబోతోందని రాష్ట గృహ నిర్మాణ, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. . తెలంగాణ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేస్తోందని అన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని పాలేరు నియోజకవర్గం కుసుమంచిలో నిర్మించిన మోడల్ ఇందిరమ్మ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. రూ. 5 లక్షల వ్యయంతో నిర్మించిన ఇంటిని మంత్రి శ్రీనివాస రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఎన్ని కుట్రలు, ఎన్ని ఆటంకాలు ఎదురైనా పేదల కల నెరవేర్చుతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు. ఒక్క రూపాయి ఎవరికీ ఇవ్వాల్సిన పని లేదని స్పష్టం చేశారు. కేవలం పేదవారయితే చాలు ఇందిరమ్మ ఇల్లు వస్తుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు నిరంతర పక్రియ అని చెప్పారు. సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్రంలో పేదవాడికి తీయని కబురు చెబుతున్నామని అన్నారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేయబోతున్నామని అన్నారు. నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం జరుగబోతోందన్నారు. రైతులకు రైతు బంధు పథకం ద్వారా ఎకరాకు రూ. 12 వేలు ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని చెప్పారు. రాష్ట్రంలో భూమి లేని నిరుపేదలకు దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఇందిరమ్మ భరోసా పథకం ధ్వారా రూ.12 వేలు రెండు విడతలుగా ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## నాలుగు పథకాలకు 45 కోట్లు

మొదటి పేజీ తరువాయి

భరోసాకు 2 వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇక, ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అన్ని పథకాలను అమలు చేస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. ప్రతి స్కీంలో కన్ఫ్యూజన్ ఏం లేదు.. పథకాలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం.. అలాగే, ఉపాధి హామీ పథకంలో సభ్యులకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులు అని వెల్లడించారు. ఇందులో సెంట్ భూమి లేని వారికి వర్తిస్తుంది అన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన స్పష్టత ప్రభుత్వం దగ్గర ఉంది. అధికారులు ఇందిరమ్మ కమిటీలు సమన్వయంతో పని చేయాలి అని సూచించారు. గ్రామాల్లో గ్రామసభ డయాస్ ఏర్పాటు చేసి చర్చించాలి.. గ్రామాల్లో ముడు చోట్ల ప్లెక్సీలని ఏర్పాటు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు.

## సందడిగా కైట్ ఫెస్టివల్

**హైదరాబాద్, జనవరి 13 :** సంక్రాంతి పండుగ అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ముగ్గులు.. ఆ తరువాత పతంగులు. సంక్రాంతి సందర్భంగా యువత ఎంతో ఉత్సాహంగా కైట్స్ ఎగురవేస్తుంటారు. మహిళలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులతో పండుగను జరుపుకోగా.. మగవారు పతంగులు ఎగురవేస్తూ ఆడి పాడి ఎంజాయ్ చేస్తుంటారు. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా పతంగులు ఎగురవేస్తుంటారు. అలాగే సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పలు చోట్ల కైట్స్ ఫెస్టివల్స్‌ను నిర్వహిస్తున్నారు. పెద్ద సంఖ్యలో ప్రజలు అక్కడకు చేరుకుని పతంగులు ఎగురవేస్తారు. ఒకరితో ఒకరు పోటీ పడి మరీ గాలిపటాలను ఎగురవేస్తారు. బోయినపల్లిలో ఏర్పాటు చేసిన కైట్ ఫెస్టివల్‌లో చిన్నారులతో కలిసి మాజీ మంత్రి మల్లారెడ్డి పతంగులు ఎగిరవేశారు. మరోవైపు హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు 7వ అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్ జరుగనుంది. అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌ను రాష్ట్ర పర్యాటక, భాషా సాంస్కృతిక శాఖ నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమాన్ని రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. 19 దేశాల నుంచి 47 మంది ఇంటర్నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ ఫెస్టివల్‌లో పాల్గొననున్నారు. అలాగే 14 రాష్ట్రాల నుంచి కైట్ ఫెస్టివల్‌లో 54 మంది నేషనల్ ప్రొఫెషనల్ కైట్ ఫ్లైయర్స్ పాల్గొంటారు. పతంగుల పండుగకు ఇండోనేషియా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, శ్రీలంక, కెనడా, కంబోడియా, స్కాట్లాండ్, థాయిలాండ్, కొరియా, ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, ఇటలీ, తైవాన్, సౌత్ ఆఫ్రికా, నెదర్లాండ్స్, తదితర దేశాలకు చెందిన 50 మంది కైట్ ఫ్లైయర్స్ హాజరుకానున్నారు. అలాగే గుజరాత్, పంజాబ్, తమిళనాడు, కేరళ, హరియాణా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తదితర రాష్ట్రాలకు చెందిన 60 మంది క్రీడాకారులు తరలిరానున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు కైట్ ఫెస్టివల్ జరుగనుంది.



## అనర్హులకు ఇళ్లు వస్తే కలెక్టర్లదే బాధ్యత

### మంత్రి కోమటిరెడ్డి సున్నితంగా హెచ్చరిక

**ఖమ్మం, జనవరి 13:** అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాల్సి ఉందని, భవనాలు ఉన్న వారికి ఇళ్లు ఇస్తే మొదటి బాధ్యులు కలెక్టర్ అవుతారని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. అర్హులైన వారికి ఇళ్లు రావాలన్నారు. అధికారులు, సిబ్బంది కీలక పాత్ర వహించాల్సి వుంటుంది.. అధికారులు, సిబ్బంది అలసత్వం ఉండొద్దు.. గ్రామాలు మీ ఇళ్లు అనుకుని పని చేయండి అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. జిల్లాలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ.. కొంచెం ఇంపా÷-టగ్గ÷ంట్ మీటింగ్ కారణంగా ఆలస్యంగా వచ్చానన్నారు. త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మిక పర్యటనలు ఉంటాయని తెలిపారు. అక్రమాలు జరుగకుండా చూడాలన్నారు. అలాగే, ప్రజా పాలనలో ప్రజలు ఎంతో ఆశతో, నమ్మకంతో ఈ ప్రభుత్వాన్ని గెలిపించారు అని రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్? రెడ్డి తెలిపారు. వారి కోసం ఒక్కొక్కటిగా పని చేసి పెడుతున్నాం.. ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా లాంటి కార్యక్రమాలు జనవరి 26 నుంచి అమలు చేస్తామన్నారు. దీనికి గాను సీఎం రేవంత్ రెడ్డి సమావేశం ఏర్పాటు చేశారు.. దానికి మంత్రులు, అధికారులు అందరు హాజరయ్యారు.. ప్రతి అర్హుడైన పేదవాడికి న్యాయం జరిగేలా ఈ ప్రభుత్వం చూస్తుందన్నారు. అర్హుడైన ప్రతి రైతుకు రైతు భరోసా అందిస్తాం.. రెవెన్యూ మంత్రి కూడ ఖమ్మం జిల్లాకు చెందిన వాడే ఆయన దగ్గర ఉండి మరి మీకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తారు.. 16 నుంచి 26 వరకు అధికారులు కష్టపడి, ప్రతి గ్రామానికి వెళ్ళి సర్వే చేయాలి.. పేదలకు ఇళ్లు అందేలా చూడాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## భారత్‌లో పెరుగుతున్న హెచ్‌ఎంపీవీ వైరస్ కేసులు



**న్యూఢిల్లీ, జనవరి 13:** భారత్‌లో హ్యూమన్ మెటాప్ న్యూమో వైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. తాజాగా మరోచిన్నారి ఈ వైరస్ బారిన పడింది. పుదుచ్చేరికి చెందిన చిన్నారికి హెచ్‌ఎమ్‌పీవీ వైరస్ పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యింది. ఆరోగ్య శాఖ అధికారి రవిచంద్రన్ వివరాల ప్రకారం.. సదరు చిన్నారి జ్వరం, దగ్గు, జలుబుతో ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న జవహర్‌లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో చేరినట్లు తెలిపారు. ప్రస్తుతం చిన్నారి వైద్య చికిత్సకు సహకరిస్తోందని చెప్పారు. కాగా, తాజా కేసుతో పుదుచ్చేరిలో హెచ్‌ఎమ్‌పీవీ కేసులు రెండుకు చేరాయి. గతవారం మూడేండ్ల చిన్నారి ఈ వైరస్ బారిన పడిన విషయం తెలిసిందే. చికిత్స తర్వాత పూర్తిగా కోలుకొని డిశ్చార్జ్ అయ్యింది. తాజా కేసుతో కలిపి భారత్‌లో హెచ్‌ఎమ్‌పీవీ కేసులు 18కి చేరాయి.

## అధికార లాంఛనాలతో మంద జగన్నాథం అంత్యక్రియలు



**హైదరాబాద్, జనవరి 13:** నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మందా జగన్నాథం అంత్యక్రియలను అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ కలెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జగన్నాథం అంత్యక్రియలకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ఆదేశించింది. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మందా జగన్నాథం.. నిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతిచెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు. మందా జగన్నాథం భౌతికకాయాన్ని నిమ్స్ నుంచి హైదరాబాద్‌లోని చంపాపేట్‌కు తరలించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు సంతోష్‌నగర్ శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్టు తెలిపారు జోగుళాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం, ప్రస్తుత ఎర్రవల్లి మండలం కొండేరు గ్రామంలో పెద్దపుల్లయ్య- మంద సవారమ్మ దంపతులకు 1951 మే 22వ తేదీన మందా జగన్నాథం జన్మించారు. ఆయన తండ్రి నాగార్జునసాగర్‌లోని పైలాన్ కాలనీలో మెకానికల్ విభాగంలో వాచ్‌మెన్‌గా, తల్లి సవారమ్మ హిల్‌కాలనీలో ఆఫీస్ అటెండెంట్‌గా పని చేశారు. విద్యాభ్యాసం అనంతరం వైద్య వృత్తిలో కొనసాగారు. ఉమ్మడి రాష్ట్రంలో టీడీపీ నుంచి పోటీచేసి నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. పొలిట్‌బ్యూరో సభ్యుడిగా కూడా కొనసాగారు. తర్వాత కొంతకాలానికి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 1996, 1999, 2004, 2009 ఎన్నికల్లో టీడీపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ఎంపీగా పోటీచేసి విజయం సాధించారు. 2014 మలిదశ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అడుగు జాడల్లో నడిచారు.



# రోడ్డు భద్రత గురించి తెలుసుకోండి

## వాహనదారులకు మంత్రి సీతక్క హెచ్చరిక



**ఆసిఫాబాద్, జనవరి 13 :** కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో రోడ్డు భద్రత మాసాతోత్సవాల్లో స్త్రీ–శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వాహనదారలు రోడ్డు భద్రత గురించి తెలుసుకోవాలి అన్నారు. బీర్లకు, బార్లలో ఖర్చు చేస్తున్నారు.. కానీ ప్రాణానికి రక్షణనిచ్చే హెల్మెట్ కోసం మాత్రం ఖర్చు చేయడం లేదని వాపోయారు. జిల్లాలో గత ఏడాదిలో 213 మంది చనిపోయారు.. మనతో పాటు మనల్ని నమ్ముకున్న వాళ్లు ఉంటారు.. అందుకే రోడ్డు భద్రత ప్రతి ఒక్కరు పాటించాలని మంత్రి సీతక్క తెలిపారు. ఇక, వాహనాలు ఎక్కి డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదు.. సెల్ ఫోన్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ చేయరాదు అని సీతక్క సూచించారు. అలాగే, ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని వెల్లడించింది. శిరస్త్రం లేకుండా వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, మితిమీరి వేగంతో వెళ్లరాదు అని పేర్కొన్నారు. దీంతో పాటు వాహనదారులు రోడ్డు మీదకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవడం వల్ల ప్రమాదాలు తగ్గిపోతాయని మంత్రి సీతక్క చెప్పారు.

# పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని కొనసాగించాలి

■ ప్రభుత్వానికి కేసీఆర్ సూచనలు ■ ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు



**హైదరాబాద్, జనవరి 13:** రాష్ట్ర ప్రజలకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి రైతులు, వ్యవసాయానికి ప్రత్యేకమైన పండుగ అని చెప్పారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ వ్యవసాయానికి పండుగ శోభ సంతరించుకుందన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రైతు సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే అన్నారు. 'పండిన పంటల రాశులతో ఇండ్లు కళకళలాడుతుంగా, రైతుల జీవితాల్లో సంక్రాంతి శోభ నిండుదనాన్ని సంతరించుకుంటుంది. నూతన తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయం పండుగ కావాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక పథకాలు ప్రారంభించింది. రైతు సంక్షేమమే తొలి ప్రాధాన్యతాంశంగా నాడు అమలు చేసిన కార్యాచరణ పదేండ్ల అనతికాలంలోనే సత్ఫలితాలు ఇచ్చింది. 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతు బీమా పథకాలు పటిష్ఠంగా అమలు చేశాం. తద్వారా సాధించిన వ్యవసాయ ప్రగతి ప్రపంచవ్యాప్తంగా పలు ప్రశంసలు అందుకుంది. దేశానికే తెలంగాణను ఆదర్శంగా నిలిపామని తెలిపారు. కుల వృత్తులకు నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, ఆర్థిక సహకారం సబ్బండ కులాల జీవితాల్లో సంక్రాంతి శోభను నింపింది. పదేండ్ల బీఆర్ఎస్ సర్కార్ వ్యవసాయరంగ అభివృద్ధి కోసం దాదాపు నాలుగున్నర లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసింది. రైతుల జీవితాల్లో వెలుగు నింపాలనే దృఢ సంకల్పంతో ముందుకెళ్లాం. ఉమ్మడి రాష్ట్రంలో దండగన్న తెలంగాణ వ్యవసాయం బీఆర్ఎస్ హయాంలో పండుగలా మారింది. రాజకీయాలకు అతీతంగా రైతన్న సంక్షేమమే ధ్యేయంగా పదేండ్ల ప్రగతి ప్రస్థానాన్ని నేటి ప్రభుత్వం కొనసాగించాలి.' అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.

### ప్రజలందరికీ కవిత భోగీ శుభాకాంక్షలు

తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత భోగీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కేబీఆర్ పార్క్ వద్ద తెలంగాణ సంస్కృతి ఆధ్వర్యంలో వైభవంగా భోగి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీ కవిత ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను వెలిగించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు వచ్చారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. హైదరాబాద్ నడిబొడ్డున పల్లె వాతావరణం సృష్టించి భోగి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. భోగి అంటేనే ప్రతికూలతను వదిలిపెట్టి నూతన ఉత్సాహంతో ముందుకు వెళ్లాలి. మన సంస్కృతిని ముందు తరాలకు అందించేందుకు పండుగలే వారధి అని కవిత పేర్కొన్నారు.

# వివాదరహితుడు, అతి సౌమ్యుడు మందా జగన్నాథం

## మంద జగన్నాథానికి నివాళులర్పించిన మాజీ మంత్రి కేటీఆర్




**హైదరాబాద్, జనవరి 13:** వివాదరహితుడు, అతి సౌమ్యుడు మాజీ ఎంపీ, సీనియర్ రాజకీయ నాయకుడు మంద జగన్నాథం అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. మంద జగన్నాథ: పార్థివ దేహానికి కేటీఆర్ నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ మందా జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నాను. జగన్నాథం మరణంతో తెలంగాణ ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పోయింది. ఆయన పాలమూరు జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. నాలుగు సార్లు ఎంపీగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. వివాదరహితుడు, సౌమ్యుడైన మందా జగన్నాథం.. తెలంగాణ మేలు కోరుకున్న వ్యక్తి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధి కాంక్షించిన వ్యక్తి జగన్నాథం అని కేటీఆర్ కొనియాడారు. గత కొంతకాలంగా మధుమేహం, రక్తపోటు, గుండె, మూత్రపిండాల సమస్యలతో జగన్నాథం బాధపడుతున్నారు. గత నెల 22న ఊపిరితిత్తుల సమస్య రావడంతో కుటుంబసభ్యులు నిమ్స్‌లో చేర్చారు. రోజురోజుకూ పరిస్థితి విషమించడంతో ఆయనను ఆర్ఐసీయూలో వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందించారు. ఆదివారం సాయంత్రం ఒక్కసారిగా గుండెపోటు రాగా, వెంటనే అత్యవసర వైద్య చికిత్స అందించినా ఫలితం దక్కలేదు. రాత్రి 7.40గంటలకు మృతి చెందినట్టు నిమ్స్ వైద్యులు బులెటిన్ విడుదల చేశారు.

# హామీలు అమలు చేసే వరకు పోరాడుతాం

## మాజీ మంత్రి జోగురామన్న

**ఆదిలాబాద్, జనవరి 13:** కేవలం అధికారంలోకి రావటానికే మాత్రమే హామీలు గుప్పించి ఇప్పుడు హామీలు అమలు చేయడం లేదని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేసేంత వరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమిస్తూనే ఉంటామని తెలిపారు. సోమవారం రైతు భరోసా కింద రూ.15000 అందజేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో ఆందోళన చేపట్టారు. మాజీ మంత్రి జోగురామన్న ఆధ్వర్యంలో అదిలాబాద్ బస్టాండ్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన మాట తప్పి మోసం చేసిందని జోగు రామన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతామన్నారు. కాగా, పోలీసులు శాంతియుతంగా నిరసన చేపడుతున్న జోగు రామన్న అడ్డుకున్నారు.



# కిషన్ రెడ్డి నివాసంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు

## ముఖ్య అతిథిగా హాజరైన ప్రధాని మోదీ,స్పీకర్ ఓం బిర్లా

## చిరంజీవి, పలువురు కేంద్రమంత్రులు, నేతల రాక



**న్యూఢిల్లీ, జనవరి 13:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. రంగురంగుల రంగవల్లులతో గ్రామాలు, పట్టణాలు ముస్తాబు కాగా.. కోడి పందేలు, ఎడ్ల పందేలతో పండగను ఘనంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఇంట్లో సంక్రాంతి సంబరాలు హోరెత్తిపోతున్నాయి. ఢిల్లీలోని ఆయన నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు కేంద్ర మంత్రులు, సినీ, ప్రముఖులు హాజరయ్యారు. ప్రధానమంత్రి ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. స్పీకర్ ఓం బిర్లా, కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసరాజు, సినీనటుడు చిరంజీవి, ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, పీవీ సింధు వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను మోదీ వీక్షించారు. గాయని సునీత పాటలతో అలరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి వెంకటేశ్వరస్వామి ప్రతిమను కిషన్‌రెడ్డి అందజేశారు. ఎంపీలు లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్ రావు, లక్ష్మణ్, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్ రెడ్డి , డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బీజేపీ నేతలు సైతం వేడుకలో పాల్గొన్నారు. అలాగే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, జ్యోతి రాధిత్య సింధియా, మనోహర్ లాల్ కట్టర్, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, సతీశ్ చంద్ర దూబే, శ్రీనివాస్ వర్మ హాజరయ్యారు. మరోవైపు పలువురు ఎంపీలు, పారిశ్రామికవేత్తలు, బీజేపీ నేతలు కిషన్ రెడ్డి నివాసానికి భారీగా చేరుకున్నారు. కేంద్ర మంత్రి నివాసానికి చేరుకున్న ప్రధాని మోదీకి కిషన్ రెడ్డి, చిరంజీవి, పెమ్మసాని చంద్రశేఖర్ సాదర స్వాగతం పలికారు. సంక్రాంతి వేడుకల నేపథ్యంలో తెలుగు సంప్రదాయం ఉట్టిపడేలా కిషన్ రెడ్డి ఇంటిని ముస్తాబు చేశారు. అతిథులకు తెలుగు వంటలను సైతం రుచి చూపించేలా పలు వంటకాలను సిద్ధం చేశారు.

# భోగి వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 13:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సందడి మొదలైంది. మకర సంక్రాంతికి ముందు రోజు వచ్చే భోగి పండుగను తెలుగు ప్రజలు ఘనంగా జరుపుకుంటున్నారు. పిల్లలు, పెద్దలు ఉదయాన్నే వీధుల్లో భోగి మంటలు వేసి సందడి చేశారు. సామాన్య ప్రజలతోపాటు సినీ, రాజకీయ ప్రముఖులు సైతం భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఇంట్లో భోగి సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు పాల్గొన్నారు. ఆయనతోపాటు ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, ముఠా గోపాల్, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బల్క సుమన్, పట్లోల్ల కార్తిక్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.



# బంగ్లా సరిహద్దుల్లో కొనసాగుతున్న ఉద్రిక్తత

## భారత హైకమిషనర్‌తో బంగ్లావిదేశాంగ కార్యదర్శి భేటీ

**న్యూఢిల్లీ, జనవరి 13:** సరిహద్దు ఉద్రిక్తతల మధ్య, బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను కలిశారు. ఈ సమయంలో సరిహద్దులో ఉద్రిక్తత గురించి ఇద్దరూ ఆందోళన వ్యక్తం చేశారు. ఇద్దరి మధ్య సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగింది. నిజానికి, షేక్ హసీనా ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ నుండి తొలగించిన తర్వాత, రెండు దేశాల మధ్య ఉద్రిక్తత కనిపించింది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలు హింసకు గురవుతున్నారు. వారిని క్రూరంగా హింసిస్తున్నారు. భారతదేశం దాని గురించి కఠినంగా ఉంది. ఇప్పుడు బంగ్లాదేశ్ సరిహద్దు నుండి కూడా చొరబాట్లు ప్రారంభమయ్యాయి. ఇటీవల బీఎస్ఎఫ్ చాలా మంది స్మగ్లర్లను పట్టుకుంది. సరిహద్దు వద్ద భద్రతా ఉల్లంఘనలను నివారించడానికి, బీఎస్ఎఫ్ సరిహద్దులో ముళ్ల తీగలను ఉపయోగిస్తోంది. బిఎస్ఎఫ్ చాలా కాలంగా ఈ పని చేస్తోంది. దీనిపై బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. భారతదేశం ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘిస్తోందని మరియు భారతదేశం–బంగ్లాదేశ్ సరిహద్దులో ఐదు చోట్ల ముళ్ల తీగలను ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోందని బంగ్లాదేశ్ తెలిపింది. సరిహద్దులో భారతదేశం కంచె వేయడం అనధికారికం. ఇలాంటి కార్యకలాపాలు ద్వైపాక్షిక సంబంధాలకు హాని కలిగిస్తాయని బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిం ఉద్దీన్ అన్నారు. ఈ సమావేశానికి ముందు బంగ్లాదేశ్ భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను పిలిపించినట్లు వార్తలు వచ్చాయి. కానీ తరువాత సరిహద్దులో కొనసాగుతున్న ఉద్రిక్తత గురించి చర్చించడానికి అతన్ని పిలిచారని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శిని కలిసిన తర్వాత, భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మ మీడియాతో మాట్లాడుతూ.. నేను విదేశాంగ కార్యదర్శిని కలిశాను. సరిహద్దు నేరాలను రహితంగా చేయడం, నేరస్థుల కదలికలను ఆపడం, మానవ అక్రమ రవాణా సవాళ్లను ఎదుర్కోవడం వంటి అంశాలపై చర్చించాను.సరిహద్దులో ముళ్ల తీగల ఏర్పాటుకు సంబంధించి మా మధ్య పరస్పర ఒప్పందం ఉందని ఆయన అన్నారు. ఈ విషయంలో బీఎస్ఎఫ్, బోర్డర్ గార్డ్ బంగ్లాదేశ్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. పరస్పర ఒప్పందం అమలు అవుతుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇంతలో బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శి జాషిమ్ ఉద్దీన్ మాట్లాడుతూ.. భారత అధికారులు ఎటువంటి రెచ్చగొట్టే ప్రకటనలు చేయవద్దని విజ్ఞప్తి చేశారు. రెచ్చగొట్టే చర్యలకు దూరంగా ఉండండి. ఎందుకంటే ఇది ఉమ్మడి సరిహద్దు వెంబడి ఉద్రిక్తతలను పెంచుతుంది. సరిహద్దులో శాంతి, సామరస్యాన్ని కాపాడుకునే విధంగా సరిహద్దు సమస్యను పరిష్కరించాలి. అంతకుముందు, బంగ్లాదేశ్ హోం వ్యవహారాల సలహాదారు లెఫ్టినెంట్ జనరల్ (రిటైర్డ్) జహంగీర్ ఆలం చౌదరి మాట్లాడుతూ.. సరిహద్దు గార్డు బంగ్లాదేశ్, స్థానిక ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత కారణంగా భారతదేశం సరిహద్దులో ముళ్ల తీగలను ఏర్పాటు చేసే పనిని నిలిపివేసిందని అన్నారు. బంగ్లాదేశ్‌తో ఉన్న 4156 కిలోమీటర్ల సరిహద్దులో భారతదేశం ఇప్పటికే 3271 కిలోమీటర్ల మేర కంచె వేసిందని, దాదాపు 885 కిలోమీటర్ల సరిహద్దుకు కంచె వేయలేదని ఆయన అన్నారు. ఇటీవల ఐదు రంగాలలో వివాదాలు తలెత్తాయి.



# ఘనంగా గోదాదేవి కల్యాణం





అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తజనం

**ప్రజానావ, వేములవాడ:** వేములవాడ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీవేణుగోపాల స్వామివారి ఆలయంలో గోదాదేవి రంగనాథ స్వామివారి కల్యాణం సోమవారం రాత్రి అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు అనంతరం కల్యాణ తంతును జరిపించారు. రాచకొండ భాను చారి క్రాంతి దంపతులు కన్యదాతలుగా వ్యవహరించారు. ప్రతి సంవత్సరం పుష్య మాసంలో గోదాదేవి రంగనాదుల స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా జరిపిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. స్థానాచారి అప్పల బీమా శంకర్, నమిలికొండ రాజేశ్వర శర్మ, ధూమాల నాగరాజు, వేద పండితులు, ఆలయ ఏఈఓ బ్రాహ్మణ గారి శ్రీనివాస్, ఆలయ పర్యవేక్షకులు గుట్ట రాజు, ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్, సురేష్, ఆలయ సిబ్బంది ఉన్నారు.

## మహోత్మురాలు జీజాబాయి



**ప్రజానావ, కాగజ్ నగర్:** కాగజ్ నగర్ పట్టణం కాపువాడలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ భవనంలో సోమవారం రాజమాత జీజాబాయి 427వ జయంతి నిర్వహించారు. ఆమె చిత్రపటానికి ఆరే కుల సంక్షేమ సంఘం తాలూకా అధ్యక్షులు చప్పిడి సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైందవ స్వరాజ్య నిర్మాత రాజమాత జీజాబాయి జయంతి జరుపుకోవడం గొప్ప విషయమని, ప్రతి ఒక్క మహిళ అమ్మ జీజాబాయిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని, వారి అడుగు జాడల్లో నడవాలని, తమ పిల్లలను దేశం కోసం ధర్మం కోసం పాటుపడేలా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గణపతి, రాజేశ్వర్, దామోదర్, రవీందర్, గిరీప్రసాద్, నానాజీ,రాందాస్ రమేష్ మరియు ఆరే కుల భాందువులు తదితరులు పాల్గొన్నారు.

## కోడి పందాల స్థావరంపై దాడి



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్:** ఈస్‌గాం ఠాణా పరిధి రాస్పల్లి గ్రామ శివారులో ఉన్న పెద్దవాగు పరీవాహక ప్రాంతంలో నిర్వహిస్తున్న కోడి పందాల స్థావరాలపై ఆదివారం టాస్క్ ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్, ఎస్సై వెంకటేశ్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేశారు. పోలీసులను చూసి కోడి పందెం ఆడుతున్న కొందరు పారిపోగా, మరికొందరిని పట్టుకొని విచారించారు. వారి వద్ద నుంచి నాలుగు పందెం పుంజులు (ఒక్కటి కత్తి గట్లు తగిలి చనిపోయి ఉంది), రూ.3020 నగదు, 10 బైకులు, 6 మొబైల్స్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని, ఈస్‌గాం ఠాణాకు అప్పగించారు. ఈ దాడిలో పీసీ రమేష్, మధు, దేవేందర్, సంజీవ్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## క్రషర్‌లో చేయి పడి రైతుకు గాయాలు



**ప్రజానావ, బెజ్జూర్:** మండలంలోని సలుగుపల్లి గ్రామానికి చెందిన నైతం శ్రీకాంత్ చేయి ప్రమాదవశాత్తూ అనే రైతు ఆదివారం వరి పొలంలో వరి గడ్డను క్రాషర్‌తో నులుపుతూ ఉండగా అకస్మాత్తుగా మిషన్ బెల్ట్ లో చేయి పడి గాయాలైనట్లు తెలిపారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్య చికిత్స నిర్వహించుటకు కుటుంబ సభ్యులు అతడిని కాగజ్ నగర్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో భర్తీ చేసినట్లు తెలిపారు. కాగా క్రషర్ లో పడి గాయాలైన చేయి రెండు చోట్ల విరిగినట్లు వైద్యులు తెలిపారని కుటుంబ సభ్యులు తెలిపారు అదృష్టవశాత్తు ప్రమాదం తప్పిందని అన్నారు.

## జాతీయ స్థాయిలో అక్షయ సత్తా



**ప్రజానావ, నేరడిగొండ:** మెదక్ జిల్లాలోని 21 వ సౌత్ జోన్ జాతీయ స్థాయి ఎంపిక ప్రక్రియలో ప్రతిభ కనబరచి సాఫ్ట్ బాల్ సౌత్ జోన్ తెలంగాణ జట్టుకు ఎంపికై పుదీచేరీ రాష్ట్రంలో జరిగే 21వ సౌత్ జోన్ సాఫ్ట్ బాల్ పురుషుల, మహిళల ఛాంపియన్షిప్ లో పాల్గొని పైనాలో కేరళ పై 2-3 తేడాతో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానం కైవసం చేసుకోంది. దీనిలో ఆదిలాబాద్ జిల్లా నుండి నేరడిగొండ నుండి ఓరగంటి అక్షయ,పాల్గొని జట్టులో ప్రతిభ కనబరచి జట్టుకు కిలకమైన పాత్ర పోశించింది. కేరళ పై 2-3 తో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానంలో వెండి పథకాన్ని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జాదవ్ అనిల్ ప్రధాన కార్యదర్శి గస్కంటి గంగాధర్, జిల్లా అసోసియేషన్ సభ్యులు మోహన్. శ్యామ్. నాగరాజ్.ఆర్గనేజర్ సెక్రటరీ అఖిల్, అభినందనలు తెలిపారు.

## బీజేపీ మండలాధ్యక్షుడిగా బుర్ర శేఖర్ గౌడ్



**ప్రజానావ, వేములవాడ:** బీజేపీ వేములవాడ అర్బన్ మండల అధ్యక్షుడిగా బుర్ర శేఖర్ గౌడ్‌ను నియమించారు. ఈ సందర్భంగా శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తనను నియమించిన కేంద్ర మంత్రి బండి సంజయ్, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చెన్నామనేని వికాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా సంస్థాగత ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎన్వీఎస్ సుభాష్, గోపు బాలరాజు, సహకరించిన బీజేపీ కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాలుగా బీజేపీలో పని చేస్తున్న తనకు మండల అధ్యక్ష బాధ్యత ఇచ్చినందుకు అధిష్టానానికి విధేయుడై, అర్బన్ మండలంలోని నాయకులు,కార్యకర్తల సహకారంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక ఎన్నికల్లో అందరి సహకారంతో మండలంలో అత్యధిక స్థానాలను గెలవడమే లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## 18న వాహనాల వేలం



**ప్రజానావ, సిరిసిల్ల :** రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్లలో స్వాధీనం చేసుకున్న వాహనాలు, వివిధ ప్రాంతాల్లో రోడ్లపై వదిలేసిన, గుర్తుతెలియని వాహనాలు, వివిధ ఠాణాల పరిధిలోని సర్వీస్ లో లేని పలు వస్తువులను ఈ నెల 18న వేలం వేస్తున్నట్టు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. తాడూర్ లోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో వేలం నిర్వహించనున్నట్టు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో ఉన్న 54 వాహనాలను సంబంధిత యజమానులు తీసుకెళ్లాలని తీసుకోకపోతే వేలం వేస్తున్నామని, గతంలో జూలై నెలలో పత్రిక ప్రకటన ఇచ్చామని, ఆరు నెలలు గడిచినా వాహనాలను తీసుకెళ్లేందుకు ఎవరూ రాకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. 54 వాహనాలలో 53 వాహనాలు స్క్రాప్ దశలో ఉన్నాయని, ఒకటి కండిషన్ దశలో ఉన్నదని వివరించారు. వేలంలో పాల్గొనడానికి ఆసక్తి గల వారు ఆధార్ కార్డు లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డుతో సహా హాజరు కావాలని చెప్పారు. ఇతర వివరాల కోసం ఫోన్ నంబర్స్ ఆర్ఐ (ఎంటీవో) o91 87126 56428ను సంప్రదించాలని సూచించారు.

## ప్రభుత్వ గురుకులాల్లోనే పిల్లలను చేర్పిద్దాం

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ప్రజానావ, కడెం :** తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణమవుతుందని, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ గురుకులాలను తీర్చిదిద్దుతున్నామని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో నచ్చన్ ఎల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శకుంతల తో కలిసి కామన్ ఎంట్రన్స్ టెస్ట్ - 2025 కు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్రంలోని నిరుపేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాలలో డైట్ చార్జీలను పెంచడంతోపాటు నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నామని తెలిపారు. సాంఘిక, గిరిజన, బిసి గురుకులాలలో 5వ తరగతి ప్రవేశాలకు, ఎస్సీ ఎస్టీ గురుకులాల్లో 6నుండి 9తరగతి వరకు, సాంఘిక సంక్షేమ చాలా గౌలిదొడ్డి,అలుగునూరులో 9తరగతి సిఓఈ, అదేవిధంగా ఎస్ఓఈ ఖమ్మం, పరిగి,8వ తరగతిలో, రుక్మాపూర్ సైనిక్ స్కూల్,మల్కాజ్ గిరి ఫైన్ ఆర్ట్ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు గాను దరఖాస్తులు స్వీకరించబడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ పాఠశాల సిబ్బంది, కాంగ్రెస్ నాయకుడు భూక్యా భిక్కు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## "యంగ్ ఇండియా కే బోల్"లో భాగస్వాములు కండి

**ప్రజానావ, ఉట్నూర్ :** దేశవ్యాప్తంగా యువతి యువతను మేలుకొల్పి,పేదల పక్షాన ప్రశ్నించే గొంతుకలనూ తయారు చేయడమే "యంగ్ ఇండియా కే బోల్" కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఉట్నూరు మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలసి యంగ్ ఇండియా కే బోల్ సీజన్ - 5 కి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. దేశవ్యాప్తంగా ఉన్న యువతను పేద ప్రజల పక్షాన పోరాటంలో చేయడంలో భాగంగా యంగ్ ఇండియా కే సీజన్ - 5ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. గెలుపొందిన వారికి నగదు బహుమతుల ప్రధానం ఉంటుందని తెలిపారు.ఇందులో గెలిచిన వారికీ ఏఐసీసీ జాతీయ అధికార ప్రతినిధిగా నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సామాజిక అంశాలపై అవగాహన



**ప్రజానావ, సిరిసిల్ల:** ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీలో పోలీసులు 'మీ కోసం' కార్యక్రమంలో భాగంగా సామాజిక అంశాలపై ఇన్‌స్పెక్టర్ కృష్ణ అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీటీమ్, నూతన చట్టాలు, సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మిమోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్టైతే 1930 నంబర్‌కి ఫిర్యాదు చేయాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ పరిధిలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, సీసీ కెమెరాల వలన ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు. సీసీ కెమెరాలు ఏర్పాటు సహకరించాలని కోరారు. వాహనదారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు.

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

మంగళవారం
14 జనవరి 2025






## సీతక్క చిత్రపటానికి క్షీరాభిషేకం

**ప్రజానావ, బెజ్జూర్ :** మండలం మూగవెల్లి గ్రామంలోని ఆదివాసులు ఆదివారం మండల సర్మేడి కొడప శంకర్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి దానసరి అనసూయ సీతక్క చిత్రపటానికి పాలభిషేకం చేశారు. సర్మేడి మాట్లాడుతూ.. మొగవెల్లి నుండి గూడెం వరకు ప్రధాన రహదారికి ఇన్చార్జి మంత్రి సీతక్క చొరవతో మరమ్మత్తులు ప్రారంభమైన సందర్భంగా మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని పలు ఆదివాసి గ్రామాలకు రోడ్లు, రవాణా సౌకర్యంతో పాటు విద్య, వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందుకు ఆమెకు రుణపడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## జీజాబాయి జయంతి



**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలోని రంగనాయక స్వామి ఆలయ ప్రాంగణంలో మాతా జీజాబాయి 427 వ జయంతిని అరే సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ వైస్ చైర్మన్ దందెర ఇస్తారి, పాపనపెట్ మాజీ ఎంపీటీసీ లంగారి శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు డోకె మహేష్, ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మహేష్, నాయకులు జున్నుగారి మధుకర్, తెలంగాణ జావిద్, ఖాజ శంషుద్దీన్ (బాబు), దుర్గం శివాజీ, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ



**ప్రజానావ, తాండూర్:** స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని అభినవ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం కిష్టంపేట తంగళ్ళపల్లి తాండూర్ బస్టాండ్ ఏరియాలో 25 నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమస్త సభ్యులు ఏ మూల ప్రవీణ్, చల్లూరి రాజేందర్, జాడి ప్రశాంత్, మైలారపు మధుసూదన్, కొంకుముట్టి సాహితీ, మైలారపు అక్షయ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించేలా చూడాలి

### సీపీఎం కాగజ్ నగర్ పట్టణ కమిటీ



**ప్రజానావ, కాగజ్‌నగర్:** కాగజ్ నగర్ పట్టణంలో వాహనదారులు రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించేలా చూడాలని సీపీఎం కాగజ్ నగర్ పట్టణ కమిటీ సభ్యులు డీఎస్పీకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీపీఎం సిర్పూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ పట్టణంలో వాహనదారులు కనీస భద్రత ప్రమాణాలు పాటించకుండా విచ్చలవిడిగా నడపడంతో తరచూ యాక్సిడెంట్లు అవుతున్నాయని అన్నారు. ఇష్టానుసారంగా రోడ్డుపైన పార్కింగ్ చేయడం వలన ప్రజలు తీవ ఇబ్బందులు పడుతున్నారని, పార్కింగ్ కు ప్రత్యామ్నాయ ఏర్పాటు చూడాలని కోరారు. పెరుగుతున్న జనాభా దృష్ట్యా రాజీవ్ గాంధీ చౌరస్తా, ఎన్టీఆర్ చౌరస్తాలలో సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సాయి కృష్ణ, నాయకులు సాయికుమార్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా శివకుమార్

**ప్రజానావ, కాగజ్ నగర్:** బీజేపీ కాగజ్ నగర్ పట్టణ నూతన అధ్యక్షుడిగా శివ కుమార్ నియమితులయ్యారు. ఆదివారం జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా శివ కుమార్ మాట్లాడుతూ.. తన పై నమ్మకంతో అవకాశం కల్పించిన ఎమ్మెల్యే హరీష్ బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపలి శ్రీనివాస్, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.






## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ

**ప్రజానావ, బెజ్జూర్ :** మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొండ్ర బ్రహ్మయ్య మాదిగ ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతుకలు కార్యక్రమాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వచ్చేనెల ఫిబ్రవరి 7న హైదరాబాద్ లోని ట్యాంక్ బండ్ సెక్రటేరియట్ ప్రాంతంలో నిర్వహించే లక్ష డప్పులు వేల గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా మాదిగలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ బుర్రి సతీష్ మాదిగ, బెజ్జూర్ మండల అధ్యక్షులు పెగడపల్లి తిరుపతి మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి గోలేటి శ్రీశైలం మాదిగ, మండల అధికార ప్రతినిధి అడ్డూరి శ్రీనివాస్ మాదిగ, వెంకటేష్ ఆరేపల్లి వెంకటేష్, ఎంఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా భారతి బలగం ప్రఖ్యాతిని మరింత ముందుకు తీసుకెళ్లాలి




**ప్రజానావ, తాండూర్:** విద్యా భారతి బలగం టీం ప్రఖ్యాతిని ముమ్ముందు సేవా దృక్పథంతో సామాజిక కార్యక్రమాలతో మరింత ముందుకు తీసుకు వెళ్లాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని విద్యా భారతి పాఠశాల కరస్పాండెంట్ సురభి ఆగమరావు అన్నారు. రాచకొండ లక్ష్మీనారాయణ జ్ఞాపకార్థం బలగం క్రికెట్ లీగ్ క్రికెట్ పోటీల్లో భాగంగా చివరి ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాఠశాల ప్రారంభం నుంచి నేటి వరకు పూర్వ విద్యార్థులు పాఠశాల పేరు ప్రఖ్యాతలు ఉద్యోగ ఉపాధి సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో ముమ్మందు మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన కోరారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న తాండూర్ సీఐ కుమారస్వామి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఒక బలగం గ్రూపుగా ఏర్పడి ఇప్పటివరకు ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలను తమ వంతు బాధ్యతగా ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం హర్షించదగ్గ విషయమని, మీలాంటి పూర్వ విద్యార్థులందరూ ముమ్ముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సురభి శరత్ కుమార్, పూర్వ ప్రధానోపాధ్యాయులు పెండ్యాల రాధా కిషన్ రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ,నిర్వాహకులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## జీజాబాయికి ఎమ్మెల్సీ నివాళి



**ప్రజానావ, సిర్పూర్(టీ):** ఛత్రపతి శివాజీ తల్లి జీజాబాయి 427వ జయంతిని సిర్పూర్ మండల కేంద్రంలోని అరె కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చన్కపూర్ శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అదిలాబాద్ ఎమ్మెల్సీ దండే విఠల్ హాజరై, జీజాబాయి చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిర్పూర్ నియోజకవర్గంలో ఆరె కులస్తులు అధిక సంఖ్య ఉన్నారన్నారు. ఆరె కులస్తులకు కమిటీ హాల్ భవనాలు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, త్వరలో సిర్పూర్ టీ మండల కేంద్రంలో రూ. 25 లక్షలతో భవనం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బొట్టు పల్లి మోహన్, మాజీ ఎంపీటీసీ ఎలుమూలే కిషోర్, గౌర అధ్యక్షుడు ఎల్మలే శంకర్, గురూజీ అశోకార్యా, మాజీ జడ్పీ చైర్మన్ సీడం గణపతి, నగరాడి రాజు, చౌదరి భగవాన్, బోయర్ రమేష్, కీర్మారె శ్యామ్ రావు, కీర్మారె నాగేందర్, ఒడ్డెట్టి నానయ్య, లోకండే వసంతరావు, దంద్రే దివాకర్, జడే కిషన్, చౌదరి నానాజీ, తిరుపతి లస్మయ్య, టీమ్రే భారత్, తోర్ గణేష్ పాల్ దేవేందర్, దంద్రే మధుకర్, చన్క పూర్ సాయినాథ్ బోయర్ విశ్వనాథ్, దంద్రే సంతోష్, కీర్మారె తరుణ్, బోర్కు టే మోహన్, మనపల్లి డోను తదితరులు పాల్గొన్నారు.

## తిర్యాణి ఎస్సైకి బీజేపీ సన్మానం




**ప్రజానావ, తిర్యాణి:** తిర్యాణి మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎంబడి శ్రీకాంత్‌ను బీజేపీ మండల అధ్యక్షుడుపులి వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాలుగా అందు బాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధానకార్యదర్శి ఆత్రం గోపాల్, జెడ సంతోష్, మండల హైందవ సంఘం మండల అధ్యక్షుడు వెన్న సంతోష్, ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు కనక హన్మంతు రావ్, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు రంగు అరుణ్ కుమార్, బూత్ అధ్యక్షుడు చిక్రం లచ్చు, తొడసం ధస్వంత్ రావు, మదవి దస్వంత్ రావు, సిడం కృష్ణా, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ పోటీలు ప్రారంభం




**ప్రజానావ, నర్సాపూర్(జీ):** చాక్‌పల్లి గ్రామంలో బుర్హాన్ షా యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలను నర్సాపూర్(జీ) ఏఎస్సై రమేష్ రవీందర్ రెడ్డి తదితరులు ఘనంగా ప్రారంభించారు. సూర్యవంశీ లక్ష్మణ్‌పటేల్ అన్ని విధాల సహాయ సహకారాలు అందించనున్నారు. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి రూ. 10వేలు, రెండో బహుమతి రూ. 5వేలు నిర్ణయించారు. టోర్నమెంట్ ముగింపు రోజు డాక్టర్ గంగాధర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ సభ్యులు రఫీ సయ్యద్, ఆజం, జావిద్, కలీమ్ తో పాటు సయ్యద్ కలీం, ఆర్టీఐ సామాజిక కార్యకర్త, పెంటర్ అసోసియేషన్ సభ్యులు షఫీ అసద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి



**ప్రజానావ, కుబీర్:** కుబీర్ మండలంలోని చోండి గ్రామంలో స్వామి వివేకానంద జయంతి ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మట్టు రవికుమార్ మాట్లాడుతూ యువత స్వామి వివేకానంద స్ఫూర్తితో చదువు జ్ఞానంలో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మట్టు రవి కుమార్, దొరపల్లి సంతోష్, దొరపల్లిమట్టు రవి కుమార్, దొరపల్లి సంతోష్, దొరపల్లి మధుసూదన్, ఎల్లారి పోతన, దరిపల్లి గజేందర్, సుదర్శన్, ధరపల్లి సాయినాథ్, దాసరి లింగం, సుభాష్ పటేల్, కే నరేష్, సూర్యభాన్, కిరణ్, డి క్రాంతి, రావుల లక్ష్మణ్, బీ గంగాధర్, ఆకుల శ్రీనివాస్, బత్తుల గంగారం తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి పట్టివేత.. నలుగురి అరెస్ట్

**ప్రజానావ, తాండూర్:** తాండూర్ మండలం రేచిని గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు గంజాయి కొని తీసుకువచ్చి ఆదివారం రోజున పంచుకుంటున్న సమయంలో తాండూర్ పోలీసులు అరెస్టు చేసినట్లు తాండూర్ ఎస్సై డీ కిరణ్ కుమార్ తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం.. రేచిని గ్రామానికి చెందిన చునార్కర్ రమణ,మచ్చ రాకేష్, కోడిపే నాగార్జున, చింతపురి శ్రీనివాస్ లు ఇస్గాం లో గంజాయి కొని తీసుకువచ్చి పంచుకుంటున్న సమయంలో పోలీసులు దాడి చేసి వారి వద్ద నుండి 1150 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను తాండూర్ పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేసి, అనంతరం అట్టి వ్యక్తులను తాండూర్ సీఐ కుమారస్వామి రిమాండ్ కు పంపించడం జరిగిందని ఎస్సై తెలిపారు.





## యూత్ కమిటీ సంక్రాంతి సంబరాలు

**ప్రజానావ, తాండూర్:** తాండూర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తాండూర్ జడ్పీహెచ్ఎస్ గ్రౌండ్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నిర్వాహకులు గ్రౌండ్ను చదునుగా చేసి ముగ్గులు వేయడానికి అనుకూలంగా చేశారు. మొదటి రోజు ముగ్గుల పోటీలలో మహిళలు, పిల్లలు ఉత్సాహంతో ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీలలో మహిళలు తీరు తీరు ముగ్గులు వేసి వాటిలో రంగులు నింపి అలంకరణ చేశారు. ముగ్గుల పోటీలలో 101 మంది మహిళలు పాల్గొన్నట్లు, ముగ్గుల పోటీలలో మొదటి, రెండవ బహుమతులను ఎంపిక చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బీజేవైఎం ఆధ్వర్యంలో సంబురాలు

**ప్రజానావ, తాండూర్:** కిష్టంపేట పరిధిలోని తాండూర్ బస్టాండ్ ఏరియాలో సోమవారం బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏముర్ల ప్రదీప్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువకులు, పిల్లలు అందరూ గాలిపటాలు ఎగరవేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు మామిడి విగ్నేష్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి దుర్గా చరణ్, 118 బూత్ అధ్యక్షులు ఏముర్ల ప్రవీణ్, 137 బూత్ అధ్యక్షులు జాడి ప్రశాంత్, సాయికుమార్, కౌశిక్, సతీష్, జేశ్వంత్, నిహాళ్, లక్కీ, అఖిల్, సాయివదన్, పిల్లలందరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా
## లెండుగురే శ్యామ్రావు విజయం



**ప్రజానావ, కాగజ్ నగర్ టౌన్ :** మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శి, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల ప్రచారం కనివిని ఎరుగని రీతిలో కొన్ని రోజులుగా ప్రచారం హోరాహోరీగా కొనసాగింది. ఆదివారం రెబ్బెన మండలం నవేగాం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో జరిగిన తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష,ప్రధానకార్యదర్శి, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి ఎన్నికలు ప్రశాంతంగా మ-ుగిశాయి. 15మంది ఎన్నికల కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. హోరాహోరీగా సాగిన ఈ ఎన్నికల్లో మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గా లెండుగురే శ్యామ్ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఆదె వసంత్ రావు గెలుపొందారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడిగా సెండే వాసు, జిల్లా ప్రధానకార్యదర్శి గా నికోడే గంగారం విజయం సాధించారు. ఈ సందర్బంగా గెలిచిన రాష్ట్ర జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు, స్థానిక మాజీ సర్పంచ్ తో కలిసి మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రి బాయి పూలే కీర్తిశేషులు శ్రీ వడాయి నారాయణ సార్ చిత్ర పటాలకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాలి సమాజంకోసం కృషి చేస్తానని మలీల హక్కులకొరకు పోరాడుతానని కష్టసుఖాల్లో మాలి కులస్తులకు అండగా ఉంటానని ఈ సందర్బంగా మాలి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురే శ్యామ్ రావు తెలిపారు.

### మాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సన్మానం

తెలంగాణ రాష్ట్ర మాలీ సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన లెండుగురే శ్యాంరావును సోమవారం వారి కార్యాలయంలో సమతా భారత్ ఐక్య వేదిక ప్రతినిధి,సామాజిక కార్యకర్త డోంగ్రి ప్రవీణ్ కుమార్ సన్మానించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో మహనీయుల ఆశయాల సాధన కోసం నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ, ప్రజా జీవితంలో మరిన్ని ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరరీ గౌతమ్, మసాడే శివరామ్ పాల్గొన్నారు.






## సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

### ఇంద్రవెల్లి ఏఎంసీ చైర్మన్ ముఖాడే ఉత్తం

**ప్రజానావ, ఇంద్రవెల్లి :** భారతదేశం భిన్న సంస్కృతి - సంప్రదాయాలకు నిలయమని ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం అన్నారు. సోమవారం ఇంద్రవెల్లి మండలంలోని దస్నాపూర్ గూడ గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముంగ్సాజీ రైతు సంఘం, ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖాడే ఉత్తం మాట్లాడుతూ...తరాలు మారుతున్న కొద్దీ సంస్కృతిని మరిచిపోతున్నామని, నేటి తరం యువతి యువకులు సంస్కృతి సంప్రదాయాలను కాపాడి భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పోటే శోభాబాయి,ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ మెంబర్ ఆర్. దిగంబర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాహకటి మాణిక్ రావు,మాజీ సర్పంచ్ కేశవరావు, గ్రామ పటేల్ యశ్వంతరావు,ప్రాజెక్ట్ మేనేజర్ గారులే సంతోష్,కాంగ్రెస్ నాయకుడు సోన్ కాంబ్లే జితేందర్, బండు పటేల్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### జంగు బాయి ఆలయాన్ని సందర్శించిన
## మంత్రి సీతక్క, బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**ప్రజానావ, ఆదిలాబాద్ (కెరమెరి):** కెరమెరి మండలం మహరాజ్ గూడ అడవుల్లోని ఆదివాసీల ఆరాధ్యదైవం జంగుబాయి అమ్మవారి క్షేత్రాన్ని సోమవారం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క దర్శించుకున్నారు. కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిఅమ్మవారికి పూజలు నిర్వహించారు. మొదటిసారి మంత్రి సీతక్క జంగుబాయి అమ్మవారి వద్దకు రావడంతో ఆదివాసీలు తమ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం,డోలు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఆదివాసీ,గిరిజన ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సహకరిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. అంతకుముందు జోడేఘాట్ లో పర్యటించిన మంత్రి రూ. 4 కోట్ల 95 లక్షల నిధులతో టూరిజం ప్రాజెక్టు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దండే విఠల్, కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్కఎమ్మెల్యేలు కోవలక్ష్మి,వెడ్మ బొజ్జు,జిసిసి చైర్మన్ కొట్నాక తిరుపతి, డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ రావు,నిర్మల్ గ్రంథాలయ చైర్మన్ అంజుమాన్, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్,మాజీ ఎంపి సోయం బాపురావ్, మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు.





## యువత క్రీడల్లో రాణించాలి

### సింగల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్

**ప్రజానావ, ఆసిఫాబాద్ రూరల్ :** యువత క్రీడల్లో రాణించాలని సింగల్ విండో చైర్మన్ అలీ బిన్ అహ్మద్ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని రౌటసంకపల్లిలో జరిగిన కబడ్డీ ఆట పోటీల్లో గెల్పొందిన విజేతలకు ఆయన బహుమతులు అందజేశారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి రాజ్ గోండు జట్టుకు రూ 7000 , రెండవ బహుమతి రాజధాని జట్టుకు రూ 5000 , తృతీయ బహుమతి బొందగూడ జట్టుకు రూ 3000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర , జాతీయ స్థాయి పోటీల్లో రాణించి జిల్లా పేరును నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టయ్య, నాయకులు ఎడ్ల పోచయ్య , రావుజి , అంబు బాయ్ , పీ ఈ టి లు సుధాకర్ , లక్ష్మణ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజానావ, బెల్లంపల్లి:** బెల్లంపల్లి 13వ వార్డు కాల్టెక్స్ ఏరియా లో సలెజ్ డ్రైన్ నిర్మాణ పనులను ఎమ్మెల్యే గడ్డం వినోద్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ బెల్లంపల్లిలో అన్ని వార్డులను అభివృద్ధి చేసే విదంగా ముందుకు వెళ్తాం అన్నారు. 13 వ వార్డు గాంధీ నగర్లో 50 లక్షల డ్రైనేజీ పనులు మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత శ్రీధర్ మరియు 13వ వార్డు కౌన్సిలర్ బండి ప్రభాకర్ చేతుల మీద కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత, కౌన్సిలర్లు ప్రభాకర్ మరియు నెల్లి రమేష్ శ్రీలతలు పాల్గొన్నారు.

## వడాల గ్రామంలో ముగ్గుల పోటీలు



**ప్రజానావ, బెల్లంపల్లి :** భీమినీ మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు, యువతులు ఇందులో పాల్గొని ఉత్సాహంగా ముగ్గురు వేశారు. భీమిని ఎస్ఐ విజయ్ కుమార్, మహిళా కానిస్టేబుల్ లో మహేశ్వరి, దీపిక, బొలిశెట్టి సౌందర్య మౌనిక న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. మొదటి బహుమతి సెల్వట్ కార్ ప్రమీల, రెండో బహుమతి పెరుగు నిరోష, మూడో బహుమతి వేల్పుల మౌనిక, కే నేహ కు, పోటీలో పాల్గొన్న వారందరికీ కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దోరిశెట్టి బానేష్, కోంద్ర సాయి, గంగారాం, మహబూబ్, పెంటు, మల్లయ్య, రదం శ్రీనివాస్, పెరుగు సంతోష్, నవీన్, బెస్త సంతోష్, కైర్, నందకిషోర్, శ్రీనివాస్, షరీఫ్, సోమయ్య, రాజయ్య, శంకర్, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్ క్లబ్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు

**ప్రజానావ, ఆసిఫాబాద్ టౌన్ :** లయన్స్ క్లబ్ ఫౌండర్ మెల్విన్ జోన్స్ జయంతి వేడుకలు జరుపుకున్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని లయన్స్ క్లబ్ లో అధ్యక్షుడు ఉబెడ్ బిన్ యాహియా క్లబ్ సభ్యులతో కలిసి మేల్విన్ జొన్స్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబెద్ బిన్ యాహియ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అంతర్జాతీయ స్థాయిలో 49000 మంది క్లబ్ సభ్యులతో 210 దేశాలలో తమ సేవలు విస్తృతం చేశామని అన్నారు. అనేక దేశాలలో విపత్కర పరిస్థితుల్లో లయన్స్ క్లబ్ ముందుండి తమ సేవలను అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి విశాల్,ట్రెజరర్ శ్యామ్,జోనల్ చైర్మన్ శంకర్,డైరెక్టర్లు వెంకట రమణా రెడ్డి,వినాయక్ రావు,వెంకన్న,శంకర్ సభ్యులు హకీమ్,భీం రావు తదితరులు పాల్గొన్నారు.



ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..

సినిమా
CINEMA



## దావూది పాటకు ఎన్టీఆర్‌ను దించేసిన బుడ్డోడు

సోషల్ మీడియాలో చిన్నారుల డ్యాన్స్ వీడియోలు తరచూ చూస్తూనే ఉంటాం. అయితే కొన్ని వీడియోలు మాత్రం నెటిజన్లను కట్టిపడేస్తుంటాయి. అలాంటి వీడియోనే ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. తారక్ నటించిన దేవర సినిమాలోని దావూది సాంగ్ ఏ రేంజ్‌లో ఫేమస్ అయ్యిందో తెలిసిందే. అనిరుధ్ రవిచందర్ కంపోజ్ చేసిన ఈ పాట మిలియన్ల సంఖ్యలో వ్యూస్‌తో టాప్ ట్రెండింగ్‌లో నిలిచింది. అయితే ఇదే పాటకు ఓ స్కూల్ ఈవెంట్‌లో ప్లే చేశారు. చిన్నారులంతా కలిసి డ్యాన్స్ చేయగా.. అందులో ఉన్న ఓ బుడ్డోడు మాత్రం దావూది సాంగ్‌కు చాలా స్టైలిష్‌గా డ్యాన్స్ చేసి ఔరా అనిపిస్తున్నాడు. విద్యార్థులంతా దావూది స్టెప్పులేస్తుంటే అందులో ఉన్న ఓ చిన్నోడు.. మధ్యలో ఉన్న బుడ్డోడికి బ్లాక్ గాగుల్స్ ఇచ్చాడు. ఇంకేంటి ఆ గాగుల్స్ పెట్టాక మరింత చెలరేగిపోయాడు. ఈ వీడియో నెటిజన్లను కట్టిపడేస్తుంది. ఇక ఈ వీడియో తారక్ కంటపడటంతో ఇంప్రెస్ అయ్యాడు. బుడ్డోడి డ్యాన్స్ చాలా ముద్దుగా ఉందంటూ రిప్లై ఇచ్చాడు తారక్. ఇప్పుడీ వీడియోతోపాటు తారక్ ఇచ్చిన రిప్లై నెట్టింట హల్ చల్ చేస్తోంది.


ఇంప్రెస్ అయిన తారక్



## డాకు మహారాజ్‌కు మొదటి డే వసూల్ ఎంతో తెలుసా..?

నందమూరి బాలకృష్ణ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూసిన డాకు మహారాజ్ థియేటర్లలో సందడి చేస్తోంది. బాబీ దర్శకత్వంలో ఎన్‌బీకే 109గా తెరకెక్కిన ఈ మూవీ జనవరి 12న (ఆదివారం) ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా సూపర్ హిట్ టాక్‌తో స్ర్కీనింగ్ అవుతోంది. కాగా వరల్డ్ వైడ్‌గా ఓపెనింగ్ డేన డాకు మహారాజ్ రూ.56 కోట్లు వసూళ్లు రాబట్టింది. బాలకృష్ణ కెరీర్‌లోనే ఇది బిగ్గెస్ట్ ఓపెనింగ్ కావడం విశేషం.డాకు మహారాజ్ సంక్రాంతి బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలువడం ఖాయమని తాజా ఫిగర్ క్లారిటీ ఇచ్చేస్తుంది. మరి రాబోయే రోజుల్లో బాలకృష్ణ వసూళ్ల పర్వం ఎలా ఉండబోతుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, ప్రగ్యాజైశ్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటించగా.. రోనిత్ రాయ్, శ్రద్ధా శ్రీనాథ్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ బాబీ డియోల్ విలన్‌గా నటించాడు. ఈ మూవీని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా తెరకెక్కించారు.

## పవన్ కళ్యాణ్ సినిమాతో ఉన్న కాంట్రాక్ట్ వల్లే వేరే సినిమాలు చెయ్యట్లేదు..

### నిధి అగర్వాల్

నిధి అగర్వాల్ తెలుగులో సవ్యసాచి సినిమాతో ఎంట్రీ ఇచ్చి అనంతరం మిస్టర్ మజ్ను, ఇస్మార్ట్ శంకర్, హీరో.. సినిమాలతో తెలుగు ప్రేక్షకులను మెప్పించింది. తమిళ్ లో కూడా కొన్ని సినిమాలు చేసింది. అయితే నిధి పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా ఒప్పుకున్న తర్వాత ఏ సినిమాని ఓకే చేయలేదు. ఇటీవల నిధి ప్రభాస్ రాజాసాబ్ సినిమాలో నటిస్తున్నట్టు మూవీ యూనిట్ ప్రకటించారు. అయితే కరోనా ముందే 2019 లోనే హరిహర వీరమల్లు సినిమాకు నిధి అగర్వాల్ ఓకే చెప్పింది. అప్పట్నుంచి రీసెంట్ గా రాజాసాబ్ వరకు ఏ సినిమా ఓకే చేయకపోవడంపై గతంలో పలు వార్తలు వచ్చాయి. ఆల్మోస్ట్ 5 ఏళ్ళు నిధి ఒకే ప్రాజెక్టు పై ఉండాల్సి వచ్చింది. తాజాగా నిధి అగర్వాల్ ఓ ఇంటర్వ్యూ లో మాట్లాడుతూ దీనిపై క్లారిటీ ఇచ్చింది. నిధి అగర్వాల్ మాట్లాడుతూ.. నేను లాక్ డౌన్ ముందే హరిహర వీరమల్లు సినిమాకు సైన్ చేశాను. పవన్ కళ్యాణ్ సర్ పాలిటిక్స్ తో బిజీగా ఉన్నారు కాబట్టి ఆయన షూటింగ్ కి డేట్స్ ఇచ్చినప్పుడు నేను కూడా ఇవ్వాలని, కాబట్టి సినిమా అయ్యేంతవరకు వేరే సినిమా ఒప్పుకోకూడదని కాంట్రాక్ట్ మీద సైన్ చేశాను. కానీ ఆ సినిమా ఆల్మోస్ట్ 4 ఇయర్స్ పట్టింది. ఈ గ్యాప్ లో చాలా సినిమాలు వచ్చాయి కానీ ఆ కాంట్రాక్టు వల్లే వేరే ఏ సినిమా ఒప్పుకోలేదు. ప్రభాస్ రాజాసాబ్ సినిమా రావడంతో ఆ సినిమా వదులుకోకూడదు అని హరిహర వీరమల్లు మూవీ టీమ్ తో మాట్లాడి, రిక్వెస్ట్ చేసి, షూటింగ్స్ కి క్లాష్ రానివ్వను అని చెప్పి రాజాసాబ్ సినిమాకు ఓకే చెప్పాను. కానీ అనుకోకుండా రెండు షూటింగ్స్ ఒకేసారి రావడంతో కొన్ని రోజులు డబల్ షిఫ్ట్ చేశాను. ఒకే రోజు విజయవాడ, హైదరాబాద్ లో షూటింగ్స్ చేసిన రోజులు ఉన్నాయి. అది నా కాంట్రాక్టు కాబట్టి, నేను ఒప్పుకొనే సంతకం పెట్టాను కాబట్టి దీనిపై ఎవర్ని అనలేను. కొన్ని ఛాన్సులు పోవడం వల్ల బాధపడ్డాను కానీ ఈ సినిమాలు పెద్ద సినిమాలు, ఎదురుచూసిన దానికి ఫలితం ఉంటుంది అని తెలిపింది.



## ఆ రోజులను గుర్తు చేసుకున్న అల్లుఅర్జున్

### 'అల వైకుంఠపురములో' సినిమాకు ఐదేళ్లు

అల్లు అర్జున్ హీరోగా నటించిన చిత్రం 'అల వైకుంఠపురములో'. త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో కూపొందిన ఈ చిత్రంలో పూజా హెగ్డే కథానాయిక. అల్లు అరవింద్, రాధాకృష్ణ సంయుక్తంగా నిర్మించారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన మూడో చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. 2020లో సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ సినిమా వచ్చి ఐదేళ్లు పూర్తి కావడంతో అల్లు అర్జున్ ఆ రోజులను గుర్తు చేసుకున్నారు. ఈ చిత్రం నా హృదయంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుందని పోస్ట్ చేశారు. సినిమా థియేటర్లు ఇంతటి ఘన విజయాన్ని అందించిన త్రివిక్రమ్, చినబాబు, అల్లు అరవింద్, తమన్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ అద్భుతమైన చిత్రానికి జీవం పోసిన నటీనటులు, సిబ్బందితో పాటు మీ అందరి ప్రేమకు కృతజ్ఞతలు అంటూ ట్విటర్‌లో పోస్ట్ చేశారు. ఈ మూవీ సమయంలో దిగిన ఫోటోలను షేర్ చేశారు. ప్రస్తుతం బన్నీ చేసిన పోస్టర్ వైరల్‌గా మారింది.




## ప్రేమలో పడ్డ జాన్వీ కపూర్, హార్దిక్ పాండ్యా

### మార్ఫింగ్ చేసిన ఫొటోలు వైరల్

జాన్వీ కపూర్‌తో హార్దిక్ పాండ్యా పీకల్లోతు ప్రేమలో ఉన్నాడని.. వాళ్లిద్దరూ ఈ మధ్యే మాల్దీవులకు వెకేషన్‌కు వెళ్లారంటూ సోషల్ మీడియాలో కొన్ని ఫొటోలు తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో జాన్వీ-పాండ్యా సముద్ర తీరంలో విహరిస్తూ, సన్నిహితంగా కనిపించడంతో చాలా మంది నెటిజన్స్ ఇది నిజమేనని అనుకున్నారు. అయితే దీనిపై నేషనల్ మీడియా ఫ్యాక్ట్ చెక్ నిర్వహించగా ఫేక్ అని తేలింది. ఈ ఫొటోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో క్రియేట్ చేసినవి అని బయటపడింది. దీంతో డేటింగ్ వార్తలు ఒట్టి పుకార్లేనని క్లారిటీ వచ్చేసింది.



## ఊర్వశి రౌతేలాతో మళ్లీ స్టెప్పులేసిన బాలయ్య

హిందూపురం ఎమ్మెల్యే, టాలీవుడ్ సీనియర్ నటుడు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమాకు పాజిటివ్ టాక్ రావడంతో.. ఆ మూవీ యూనిట్ ఆదివారం రాత్రి సక్సెస్ పార్టీ నిర్వహించింది. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జరిగిన ఈ పార్టీకి బాలకృష్ణతో పాటు ఆ సినిమా దర్శకుడు, నిర్మాత, హీరోయిన్లు, పలువురు హీరోలు హాజరై సందడి చేశారు. డాకు మహారాజ్ సక్సెస్ పార్టీలో బాలయ్యతో పాటు యంగ్ హీరోలు విశ్వక్సేన్, సిద్ధూ జొన్నలగడ్డ హంగామా చేశారు. సిద్ధూ, విశ్వక్సేన్ చెంపలపై బాలయ్య ముద్దులు పెట్టి.. అందర్నీ హుషారుపరిచారు. ఈ ఇద్దరు హీరోలు కూడా బాలకృష్ణపై తమకున్న అభిమానాన్ని చూపించారు. ఈ ముద్దుల వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది. నా సక్సెసే మీ సక్సెస్ అని, ఇది ఫిల్మ్ ఇండస్ట్రీ సక్సెస్ అని డాకు మహారాజ్ పేర్కొన్నారు. ఇక ఊర్వశి రౌతేలాతో బాలయ్య మళ్లీ స్టెప్పులేశారు. దబిడి దిబిడి పాటకు డ్యాన్స్ చేస్తూ ఊర్వశితో ఊగిపోయారు బాలయ్య. బాలయ్య స్టెప్పులేస్తూ ఆమె దగ్గరకు రాగానే.. ఊర్వశి అటు నుంచి పక్కకు వెళ్లిపోయింది. అయితే ఈ వీడియోని ఊర్వశి తన ఇన్‌స్టాలో పోస్టు చేయడంతో వైరల్ అయింది.



దబిడి దిబిడి పాట స్టెప్పులపై సోషల్ మీడియాలో విపరీతమైన ట్రోలింగ్ జరిగిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే అయిన బాలకృష్ణతో అసభ్యకరమైన స్టెప్పులు వేయించారంటూ శేఖర్ మాస్టర్‌ను నెటిజన్స్ ఏకిపారేశారు. కూతురు వయసున్న ఊర్వశి రౌతేలాతో బాలయ్య అలాంటి స్టెప్పులేయడం అసభ్యకరంగా ఉందని కామెంట్ చేశారు. సక్సెస్ పార్టీలో మరోసారి ఊర్వశితో బాలయ్య అదే స్టెప్పులేయడం కాస్త వైరల్ అయింది.

## సంక్రాంతి సెలబ్రేషన్స్‌లో సినీహీరోలు

దేశ వ్యాప్తంగా సంక్రాంతి సెలబ్రేషన్స్ మొదలయ్యాయి. తెలుగువారి పెద్ద పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా సెలబ్రేట్ చేసుకుంటున్నారు. సోమవారం భోగి సందర్భంగా భోగి మంటలు వేస్తూ.. సందడి చేస్తున్నారు. సినీ తారలు అభిమానులకు శుభాకాంక్షలు చెబుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ అందరికీ భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు చెబుతూ ట్వీట్ చేశారు. సాయిధరమ్ తేజ్, రామ్ పోతినేని కూడా విషెస్ తెలిపారు. తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో మోహన్‌బాబు, విష్ణు పాల్గొన్నారు. భోగి మంటలు వేశారు. తెలుగు రాష్ట్రాల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు చెప్పారు. "ప్రతి రోజు బాగుండాలని భగవంతుడిని కోరుకుంటాం. అందరూ బాగుండాలి. సంక్రాంతి అంటే రైతు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. ఇలాంటి పండగలను ఆనందంగా జరుపుకోవచ్చు. సినిమా మిత్రులకు వారు తీసిన సినిమా హిట్ అయితేనే నిజమైన పండగ. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, కరవు కాటకాలు రాకూడదని, రైతు బాగుండాలని కోరుకుంటున్నా. జాగ్రత్తగా పండగ చేసుకోండి" అంటూ అందరికీ సంక్రాంతి విషెస్ చెప్పారు మంచు విష్ణు. వైజాగ్‌లో జరుగుతోన్న సంక్రాంతి వేడుకల్లో సాయికుమార్ కుటుంబసమేతంగా పాల్గొన్నారు. 1975 జనవరిలో తన మొదటి సినిమా విడుదలైందని.. తాను ఇండస్ట్రీకి వచ్చి 50 సంవత్సరాలు అయిందని అందుకే ఈ సంక్రాంతి మరింత ప్రత్యేకమన్నారు.





Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**